కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
శనివారం 29, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## మున్నేరుకు కరకట్ట

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

### అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నిర్మాణం ప్రారంభిస్తాం

- వచ్చే ఏడాది నుంచి ఈ బాధలు ఉండవు
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మున్నేరు ముంపు ప్రాంతాల్లో పర్యటన
- బాధిత కుటుంబాలకు భరోసా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మున్నేరుకు కరకట్ట నిర్మాణం అనేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గ పరిధిలోని ముంపుకు గురైన పెద్దతండా, ఆర్టీసీ కాలనీ, కేబీఆర్ నగర్, బొక్కల గడ్డ, కరుణ గిరి, రాజీవ్ స్వగృహా తదితర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భం గా బాధలో ఉన్న ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించారు. వారి కన్నీటి బాధలను చూసి చలించిపోయారు. వరద ఉధృతికి కొట్టుకొని పోయి మృతిచెందిన సతీష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ. 25వేలను సాయంగా అం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బాధలను మరో మూడు నెలలు వరకు మాత్రమే ఉంటాయని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరకట్ట నిర్మాణం కాంక్రీటుతో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది వర్షాకాలం లోపు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మిగతా 2లో..





### ధైర్యంగా ఉండండి అండగా

# మేమున్నాం

### వరద బాధితులకు ఎమ్మెల్సీ తాతా మధు అభయం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం పునరావస కేంద్రాల్లోని బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా బాధితులకు భరోసా ఇచ్చారు. మున్నేరు వరద ముప్పు ప్రాంతాల ప్రజల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిగతా 2లో..

### పుంపు ప్రాంతాన్ని పరిశీలించిన

# భట్టి విక్రమార్క

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

వాతావరణ శాఖ అధికారులు పదేపదే భారీ వర్షాలపై సూచనలు చేసినప్పటికీ ప్రజలను అప్రమత్తం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వ వైఫల్యం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం పాలనను పూర్తిగా మర్చిపోయింది. పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఖమ్మం నగరంలోని మున్నేరు వాగు వద్దనున్న వెంగలరావు కాలనీలోని ప్రజలు పడుతున్న భాధ నేను కళ్లారా చూసాను. మిగతా 2లో..



# మున్నేరుకు కరకట్ట కాంగ్రెస్‌తోనే సాధ్యం



(మొదటిపేజీ తరువాయి..)

ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని సూచించారు. ముంపుకు గురైన కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, నగర ఓబీసీ సెల్ ఛైర్మన్ బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని నరేంద్ర, దొడ్డా నగేష్, మలీదు జగన్, ఎం.డీ. ముస్తాఫా, నాగండ్ల దీపక్ చౌదరి, కొప్పెర ఉపేందర్, పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.





## ధైర్యంగా ఉండండి అండగా మేమున్నాం

(మొదటిపేజీ తరువాయి..)

పునరావస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పునరావస కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించి, బాధితులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు తగ్గుతుండడంతో శానిటేషన్ పనులు కొనసాగుతున్నాయని, శానిటేషన్ పనులు పూర్తయిన వెంటనే బాధితుల ఇళ్లకు తిరిగి వెళ్ళవచ్చు అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వివిధ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





## పుంపు ప్రాంతాన్ని పరిశీలించిన భట్టి విక్రమార్క

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పటివరకు అధికారులు ఈ ప్రాంతానికి వచ్చి



ప్రజలకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేయలేదు. కనీసం ముంపు భాదితులను కలసి వారికీ భరోసా కూడా కల్పించకపోవడం అత్యంత దురదృష్టకరం. అధికార యంత్రాంగాన్ని ప్రజల కోసం పనిచేసేలా చూడాలని ముఖ్య మంత్రి కేసీఆర్ కు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క హితవు పలికారు. అధికార యంత్రాంగాన్ని బీఆర్ఎస్ పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసేలా చూడాలని భట్టి విక్ర మార్క చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని ప్రాంతాల్లో అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయ డంతో పాటు.. వారికి పరిహారాన్ని అందించాలన్నారు.

## మానవతారాయ్ తప్పుడు మాటలు మాట్లాడితే నాలుక చీరేస్తాం

### తీవ్రంగా హెచ్చరించిన మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి

ఖమ్మం, జులై 27, కెరటం న్యూస్

సోషల్ మీడియాలో బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారిపై జిల్లా పార్టీ నాయకులు పై పిచ్చి రాతలతో ప్రేలాపనలు చేస్తున్న మానవతారాయ్! నీకు దమ్ముంటే మా అధ్యక్షులు వారు మొన్న పెట్టిన ప్రెస్ మీట్ కు సమాధానం చెప్పుకో కానీ వ్యక్తిగతమైన ఆరోపణలు దిగితే ఖబర్దార్ జిల్లా నుండి తరిమి కొడతామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి గారు తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేశారు మానవతారాయ్ బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ ఉండేవాడని గతంలో గురుకుల ప్రిన్సిపల్ సెక్రటరీ పై కూడా ఇలా ఆరోపణ చేస్తే విద్యార్థులు తల్లిదండ్రులతో అతనికి తగు బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు నీకు గానీ నీ వెనకాల ఉండి ప్రోత్సహిస్తున్న నాయకులు కానీ దమ్ము ధైర్యం ఉంటే మా అధ్యక్షులు వారు అడిగిన దానికి సమాధానం చెప్పు రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత ఆరోపణ చేసి జిల్లాలో ఏదో సెన్సేషనల్ అవుదామని అనుకుంటే నీ నాలుక చీరెస్తాం బిడ్డ! ఉస్మానియా యూనివర్సిటీ లో రూమ్ రూమ్ కి తిరిగి ఎంగిలి ముద్దలు అడుగుకొని తినే వాడివి నువ్వు మా ఎమ్మెల్సీ తాత మధు సుధన్ నీ తిట్టే అంతటి వాడివా సీనియర్ నాయకుడుగా ఉంటూ ఎన్నో ఏండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న సండ్ర వెంకట వీరయ్య పై లేనిపోని ఆరోపణ చేస్తే నీవు ఇన్చార్జిగా ఉంటున్న సత్తుపల్లి నియోజకవర్గంలో నీ పార్టీని చిత్తుగా ఓడించుతారు బిడ్డ వెంటనే మా నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి గారు జాగృతి ఇంచార్జి బొబ్బిళ్లపాటి బాబురావు పెద్ద గోపవరం సర్పంచ్ ఇనపనూరి శివాజీ చేకూరి సతీష్ పెద్దప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.



# ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలం

- వరదలతో ఖమ్మం అభివృద్ధి ఏంటో రుజువయింది
- తొమ్మిది ఏండ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- బీఆర్ఎస్వి ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వర్షపాతం నమోదుపై వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉన్న ముందస్తు చర్యలు చేపట్టడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 9 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాను ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక మంత్రి మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. తొమ్మిదేళ్ల ఖమ్మం అభివృద్ధి రెండు రోజుల వర్షం తోనే బయటపడిందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కో ఖమ్మం నగరం ఎలా ఉందో ప్రత్యేక తెలంగాణలోనూ అంతే ఉందని విమర్శించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరిస్తున్న మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడం దారుణమని అన్నారు. గత రెండు రోజుల నుండి వర్షంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ వారికి ధైర్యం చెబుతూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. బంగారు తెలంగాణలో వర్షాలు వస్తే పడవలేసుకొని తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. జలగం నగర్ కు చెందిన సతీష్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోతున్న అతన్ని పట్టించుకునే పరిస్థితిలో నేడు ప్రభుత్వం లేదని అన్నారు. ఇంకా రెండు రోజులు వర్షాలు కురి సే అవకాశం ఉన్నందున మున్నేటి పరివాహక ప్రాంతంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, వరి నార్లు, మిరప నార్లు పోసిన రైతులకు అండగా నిలిచి వారికి కూడా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్వి ప్రచారాల ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం అని రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తేటతెల్లం అయిందని అన్నారు.ఎంతో కొంత డబ్బు ముట్ట జెప్పి మళ్ళీ ఎన్నికల్లో గెల్వవచ్చు అనే ఆలోచన తప్ప ముంపు బాధితులకు అండగా ఉండాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు అని విమర్శించారు.వాతావరణ శాఖ హెచ్చరికలను బేఖాతర్ చేసి ప్రభుత్వం మున్నేటి పరిసర ప్రాంత ప్రజలను కాపాడడంలో విఫలం చెందిందని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యం లో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అనే పతకం ప్రవేశ పెట్టి నది పరివాహక ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఆ విధమైన చర్యలు చేపట్ట కుండ ఎన్నికల హడావిడిలో భాగంగా అధికారుల తరలింపు చర్యల్లో నిమగ్నమై ఉన్నారని విమర్శించారు. ఎఫ్‌సిఐ గోదాం నుండి మున్నేరు వరకు ఉన్న ప్రాంత ప్రజల ఇండ్లలో సామాన్లు వాహనాలు వరదకు కొట్టుకు పోయాయని ఆరోపించారు. పరిస్థితిని తెలుసుకునేందుకు మున్నేరు పరివాహక ప్రాంతంలో పర్యటించగ తనకు అన్ని సమస్యలే ఎదురు అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన బాధితులకు తక్షణమే 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ.. మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలపై ప్రభుత్వం మొద్దు నిద్రవీడాలని ఇప్పటికైనా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ సైల ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్సేల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలిధు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, నగర సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోజట్ల సత్యనారాయణ, మిక్కిలినేని నరేంద్ర, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, జహీర్ భాయ్, నగర మైనారిటీ సేవాదళ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, అబ్బాస్ బాయ్, గౌస్, శంకర్ నాయక్, నాయకులు సాదే శంకర్, శ్రీశైలం, మజాయుద్దీన్, శ్రీనివాస్, వాషిం తదితరులు పాల్గొన్నారు.

---

## బంజారాలను ఎస్టీల జాబితా నుంచి
# తొలగించాలనడం సరికాదు
### బీజేపీ ఎంపీ సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలపై నిరసన

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బంజారాలను ఎస్టీలను తొలగించాలని బిజెపి ఎంపీ సోయం బాపూరావు ప్రకటనను ఖండిస్తూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గిరిజన సంఘం గిరిజన సమాఖ్య సేవాలాల్ సేన ఎల్‌హెచ్‌పిఎస్ సారాధ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారంగా హక్కులు 1976లో బంజారాలకు గిరిజనులుగా హక్కులు వచ్చినయ్ దీని గురించి మాట్లాడే హక్కు బిజెపి ప్రభుత్వానికి గాని మరియు సోయం బాబురావు కు గాని లేదన్నారు. రిజర్వేషన్ తీసేయాలని ప్రకటన చేశారు దాన్ని ఉపసర్వించుకోవాలని లేని పక్షాల్లో భవిష్యత్తులో అన్ని సంఘాలు కలిసి భారీ ఎత్తున ఉద్యమాలు చేసి బిజెపి పార్టీని తెలంగాణలో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. గిరిజన సంఘం నాయకుడు భూక్య వీరభద్ర నాయక్ మాట్లాడుతూ గిరిజనుల తోటి కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని మణిపూర్ రాష్ట్రంలో పెట్టిన చిచ్చుని తెలుగు రాష్ట్రాల్లో పెట్టాలని చూస్తుందని దీని ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని వెనక తగ్గనియెడల అన్ని సంఘాల తోటి కార్యచరణ రూపొందించి భవిష్యత్తులోత్త పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు చంద్రం నాయక్, మహిళా అధ్యక్షురాలు బానోతు తారా దేవి, కార్య నిర్వాహక కార్యదర్శి బానోతు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు జరుల భీముడు, జిల్లా నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్, రిటైర్డ్ ఆర్టీసీ డివిఎం నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రేఖ నాయక్, లావుడియా నాయక్, ఆంగోత్ బద్దు నాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ధరావత్ సక్రు నాయక్, ఏఐబిఎస్ఎస్ టీం సేవాలాల్ సేన రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు బానోత్ శ్రీకాంత్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గులోతు బావసింగ్ నాయక్, సేవాలాల్ సేన వైరా ఇంచార్జిలతో పాటు గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ వీరన్న, గిరిజన సంఘం కార్యదర్శి భూక్య ఉపేందర్ నాయక్‌లు పాల్గొన్నారు.



---

## మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన
# ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం రూరల్ మండలం మున్నేరు వరద ప్రభావిత కాలనీలలో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి వరద ముప్పు ప్రాంతాలలో





పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు తక్షణమే శానిటేషన్ పనులను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బురద మయమైన కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ ఖమ్మం రూరల్ శ్రీమతి బెల్లం ఉమాదేవి, జడ్పిటిసి ఖమ్మం రూరల్ ప్రసాద్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ శ్రీమతి సుమ, ఖమ్మం రూరల్ ఎంపీడీవో అశోక్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మద్దెల విజయ్, శ్రీను, రేపాకుల రవి, సాయి మోహన్, సతీష్ మరియు ఇతర కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

---

## మంత్రి పువ్వాడను మర్యాదపూర్వకంగా
# కలిసిన జేసీలు..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో నూతన బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ (లోకల్ బాడీస్), మధుసూధన్ నాయక్(రెవెన్యూ) లు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. మున్నేరు వరద పూర్తిగా అదులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అధికారులు, సిబ్బంది తమ కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వరద సహాయక చర్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలకు అవసరం అయ్యే సేవలు అందించాలన్నారు.





# నోటరీలపై పార్లమెంట్‌లో
# నామ గళం

- **దేశ వ్యాప్తంగా 63051 దరఖాస్తులు పెండింగ్**
- **తెలంగాణాకు సంబంధించి 1969 దరఖాస్తులు పెండింగ్**
- **నోటరీల నియామకంలోనూ తెలంగాణాపై వివక్షే!**
- **5 ఏళ్లలో తెలంగాణ నుంచి కేవలం 79 మందే నియామకం**
- **మిగతా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో నియామకాలు**
- **పెండింగ్ నిజమేనని అంగీకరించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి**
- **లోక్‌సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం బ్యూరో, జూలై 28, కెరటం న్యూస్



కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అడ్వకేట్ నోటరీలపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు లోక్ సభలో శుక్రవారం పెద్ద ఎత్తున గళం విప్పారు. ఏళ్ల తరబడి కేంద్రం వద్ద మగ్గుతున్న పెండింగ్ అడ్వకేట్ నోటరీ దరఖాస్తుల సంగతిని తేల్చాలని పట్టుబట్టారు. తెలంగాణాతో సహా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కేంద్ర నోటరీలకు సంబంధించి కేంద్రం వద్ద 63051 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్ధం చేసుకోవచ్చని నామ పేర్కొన్నారు. తెలంగాణాకు సంబంధించి ఇప్పటి వరకు కేంద్రం వద్ద 1969 నోటరీల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం దారుణమన్నారు. గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులను ఎందుకు నోటరీలుగా నియమించకుండా ఇబ్బందిపెడుతుందని ప్రశ్నించారు. ఎంతో మంది పేద కుటుంబాల నుంచి వచ్చి, న్యాయ విద్యనభ్యసించి, నోటరీల కోసం దరఖాస్తు చేసుకుని, ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని, దీని వల్ల ఉపాధి దెబ్బతినడంతో పాటు ప్రజల సర్వీసుకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతుందన్న సంగతి కేంద్రానికి తెలియదా? అని నామ ప్రశ్నించారు. గత అయిదేళ్లుగా తెలంగాణాతో సహా దేశ వ్యాప్తంగా ఈ పరిస్థితి ఎందుకు నెలకొన్నదని, ఇందుకు గల కారణాలను తెలియజేయాలని నామ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 2021లో కేంద్ర న్యాయ శాఖ నోటరీల కోసం దరఖాస్తులు స్వీకరించి, ఇంత వరకు ఎవరినీ కేంద్ర నోటరీలుగా నియమించకపోవడంతో న్యాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రినే ఈ విషయాన్ని స్వయంగా అంగీకరించారని అన్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తూ నోటరీ దరఖాస్తులు పెండింగ్లో ఉన్న సంగతి వాస్తవమేనని అంగీకరించారని అన్నారు. గత అయిదేళ్ల కాలంలో తెలంగాణా నుంచి కేవలం 79 మందిని మాత్రమే కేంద్ర నోటరీలుగా నియమించి, వివక్ష చూపించారని నామ ధ్వజమెత్తారు. అన్నింటా వివక్ష చూపించినట్లే న్యాయ వ్యవస్థలో కూడా తెలంగాణ న్యాయవాదుల పట్ల కేంద్రం తీవ్ర వివక్షతను కనబరుస్తుందని తేటతెల్లమవుతుందన్నారు. గుజరాత్ కు సంబంధించి అయిదేళ్లలో 1896 మందిని నోటరీలుగా నియమించడం గమనార్హం. మహారాష్ట్రలో 1949 మందిని, రాజస్థాన్లో 786 మందిని, ఉత్తరప్రదేశ్లో 504 మందిని, కర్నాటకలో 570 మందిని, బీహార్ 168 మందిని, ఆంధ్రప్రదేశ్ నుంచి 172 మందిని కేంద్ర నోటరీలుగా నియమించి, తెలంగాణా నుంచి కేవలం 79 మందిని మాత్రమే నియమించ డమేమిటని మండిపడ్డారు. నోటరీ కోసం దరఖాస్తు చేసుకున్న న్యాయవాదులను ఎందుకు నోటరీలుగా నియమించుకుండా కాలయాపన చేస్తూ ఇబ్బందిపెడుతున్నారని నామ కేంద్రాన్ని నిలదీశారు.

2021లో తెలంగాణాతో సహా దేశ వ్యాప్తంగా న్యాయవాదులు నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారని, కానీ ఇంత వరకు ఎవరినీ నోటరీలుగా నియమించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. 2021లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన న్యాయవాదులు నోటరీలు కోసం కళ్లు కాయాలు కాచేలా ఎదురు చూస్తున్నారన్న సంగతి వాస్తవం కాదా? అని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కేంద్ర న్యాయ శాఖ వద్ద ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివ రాలను ,ఇప్పటి వరకు నోటరీలుగా ఎంత మందిని నియమించారో తెలియ జేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తారని నామ ప్రశ్నించగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ స్పందించి, సమాధానం ఇచ్చారు. కేంద్రం వద్ద 2021 నుంచి నోటరీ దరఖాస్తులు పెండింగ్లో ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. సెంట్రల్ నోటరీల నియామక ప్రక్రియ నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, దీనికి ఒక సమయమంటూ ఏది లేదన్నారు. కాలానుగుణంగా మారుతున్న నోటరీస్ రూల్స్ అనుగుణంగా నియామకాలు ఉంటాయని, ఇందుకు నిర్ధిష్టకాల వ్యవధిని సూచించలేమన్నారు.

---

### తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు
## దరఖాస్తు ఆహ్వానం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నేషనల్ సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సౌత్ ఇండియన్ శాఖ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆగస్టు 29 2023 తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుండి తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పంజాల ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . సాహిత్యం రచన. కవులు. కళాకారులు. సంగీతం. నృత్యం. భరతనాట్యం .కూచిపూడి నాట్యం కోలాటం బృందం. చిత్రలేఖనం. శిల్పం. నాటకం. జానపదం. మిమిక్రీ. అవధానం. విద్య. వైద్యం .ఇంద్రజాలం. ముఖాభినయం. హరికథ .ఒగ్గు కథ .బుర్రకథ. రంగస్థలం కళాకారులు. జ్యోతిష్యం. వాస్తు. యోగా .డోలక్. హార్మోనియం. భజన కళా రంగం .సామాజిక సేవా.క్రీడలు. షార్ట్ ఫిలిం. పర్యావరణ పరిరక్షణ .గ్రామీణాభివృద్ధి. పట్టణాభివృద్ధి. ఉద్యోగ. ఉపాధ్యాయ. ప్రజా ప్రతినిధులు. మరియు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ -10 -08- 2023.లోగా



దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం హైదరాబాద్ మరియు విజయవాడ లో జరుగును పూర్తి వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్స్ 9100174351, 9441261585 సంప్రదించగలరు.

---

### వరద బాధితులకు వద్దిరాజు సేవా సమితి సాయం

ఖమ్మం, జూలై 28, కెరటం న్యూస్: నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మున్నేరు వరద నీటి ప్రవాహానికి నిరాశ్రయులైన బాధితులను వద్దిరాజు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదుకున్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన అభిమానులు శుక్రవారం 48వ డివిజన్‌లో సుమారు 100 మంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందజేశారు. స్థానిక కార్పోరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పోరేటర్ తోట రామారావుల సమక్షంలో రవిచంద్ర అభిమానులు బాధిత కుటుంబాలను కలిసి.. వారికి ధైర్యం చెప్పి బియ్యం బస్తాలు అందజేశారు. ఎంపీ రవిచంద్ర గారు ఎల్లప్పుడూ పేదలను ఆదుకోవడంలో ముందుంటారని.. ఆయన సూచన మేరకే తాము బియ్యం పంపిణీ చేశామని వద్దిరాజు సేవా సమితి బాధ్యులు తెలిపారు.



---

## డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ప్రధాన కాలువలు

- **తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన**
- **పంట కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**
- **బొంతు రాంబాబు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

వైరా, కెరటం న్యూస్: వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న పరిస్థితి దాపురించింది తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కాలువలు మరమ్మతులకు నోచుకోక సాగునీరు ముందుకు సాగే అవకాశం లేదని అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో చెత్త డంపింగ్ ప్రధాన కాలువలు లో వేయడం వల్ల పశువులు నీరు త్రాగడం వల్ల జబ్బు బారిన పడేందుకు అవకాశం ఉంది అని అన్నారు, అనేక గ్రామాల్లో కాలువలు నీరు ప్రజలు అవసరాలు కోసం వినియోగించడం జరుగుతుంది అని అన్నారు వైరా మున్సిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పంట కాలువలలో చెత్త డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు పంట కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని కోరారు

**ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఇరిగేషన్ అధికారులకు వినతి**

వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రధాన కాలువలులో చెత్త డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావులకు తెలంగాణ రైతు సంఘం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, హరి వెంకటేశ్వరావు బెజవాడ వీరభద్రం, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, చిత్తారు మురళి, ఇమ్మడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

